


## నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు**

మల్లాది వెంకటకృష్ణమూర్తి

**తన** వెంగళ్రావ్ టోపీ ధరించిన తన తండ్రి ఫోటో , స్టూడియోకి తీసుకువచ్చి అడిగాడు.

"ఈ ఫోటో లోంచి టోపీని తీసెయ్యగలరా?"

"ఓ..తేలిగ్గా తీసేస్తాం.. ఇంతకీ మీ నాన్నగారిది బట్టతలా? లేక క్రాఫా?" అడిగాడు స్టూడియో అతను.

"అదీ.. అడగాలా? టోపీ తీసేస్తే తెలుస్తుందిగా.." విసుక్కున్నాడు వెంగళ్రావు..

❀❀

చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

లెక్చరర్ సరళ "వీణా! వివాహానికి భవిష్యత్ కాలమేమిటి" అని ప్రశ్నించింది.

వీణ తడుముకోకుండా జవాబిచ్చింది "విడాకులు"

రామ్‌సేట్‌కు ఆపరేషన్ జరగబోతూంది. బెడ్‌మీద పడుకుంటూ జేబులోకి చేయి పోనిచ్చాడతను. అది గమనించిన డాక్టర్ "ఫర్వాలేదు ఫీజు తర్వాత ఇవ్వొచ్చు" అన్నాడు. దానికి సేట్ ముక్తసరిగా "అబ్బే అదికాదు మత్తుమందు ఇస్తారు కదా జేబులో ఎంతుందో ఏమోనని జాగ్రత్తపడుతున్నాను" అన్నాడు.

"నువ్వు చెప్పినట్టు ఆ డాక్టర్ కేవలం స్కిన్ స్పెషలిస్టే కాదు. నిజానికి అతను ముక్కు, గొంతు, చెవి, స్పెషలిస్టు కూడా."

"అరే నీకెలా తెలిసిందా సంగతి?"

"అతని బిల్లే చెబుతోంది -నాకున్న అవన్నీ కోసేసినట్లు"

"ఈ బాధ భరించలేను డాక్టరుగారూ వీలైనంత త్వరగా చనిపోవాలనిపిస్తోంది."

"ఫరవాలేదు. నేనున్నాగా నన్ను పిలిచి మంచిపనే చేశారు. "

పేద కుటుంబాన్ని గురించి ఓ వ్యాసం రాయమని టీచర్ పిల్లల మధ్య పోటీ పెట్టింది. అప్పుడో సిరితల్లి ఇలా రాసింది.

"పూర్వం ఓ పేదకుటుంబం వుండేది. అందులో తల్లి పేదరాలు. తండ్రి పేదవాడు. వంటమనిషి పేదవాడు. డ్రైవరు పేదవాడు. పనిమనిషి పేదది. తోటమాలి పేదవాడు. అందరూ పేదవాళ్ళే"

పటాన్ని గోడకు వేలాడదీసే ప్రయత్నంలో వున్న భర్తతో ఓ భార్యామణి -

"నేను అర్జంటుగా బయటకు వెళ్తున్నాగానీ సుత్తి డ్రాయర్లో వుంది. మేకులు కప్‌బోర్డ్‌లో వున్నాయి. మందులు ఫస్టెడ్ బాక్సులో వున్నాయి గుర్తుంచుకోండి"

"భార్యాభర్తల మధ్య దాపరికాలుండకూడదు. ప్రతిరోజూ నేనేం చేసిందీ అంతా మా ఆవిడతో చెపుతుంటాను" అయినా గొడవలే.

"అది తప్పు. మా ఆవిడకి నేను జరగనివన్నీ ఊహించి చెప్తాను. మాకేం గొడవలు లేవు."

స్కూలు పిల్లల ఎక్స్‌కర్షన్ జరుగుతూంది. టీచరు తోటలోని మామిడి చెట్టును చూపిస్తూ -

"రామూ! ఎగిరి ఓ పండునందుకోగలవా?" అంది.

"ఒక్కటేనాండీ!? మరి నాకో" అన్నాడు ఇబ్బందిగా ఆ కుర్రాడు.

"ఏమండీ.. పక్కింటావిడ మనింట్లో మానేసిన పనిమనిషి ఎలాంటిదని అడిగితే ఉత్త బద్ధకస్తురాలు, సమయానికి రాదు వాగుడు కాయ అని చెప్పాను. 'దాని గురించి మంచి విషయాలేం లేవా?' అని అడిగితే ఏం తోచలేదు. ఏం చెప్పమంటారు?"

భర్త: ఆ.. ఏముంది సుష్టుగా భోంచేస్తుంది, సుఖంగా నిద్రపోతుంది అని చెప్పితేచాలు.

రాజకీయ ప్రముఖులున్న మిలటరీ ప్రయాణించే విమానాలు విమానాశ్రయంలో దిగే ముందు రేడియోలో కంట్రోల్ టవర్‌కి విమానంలో "టైగరుందని" కోడ్ భాషలో చెప్పడం ఆనవాయితి.

ఓసారి విమానంలో కొంత మంది మంత్రివర్యులు ప్రయాణిస్తున్నారు. ఆ విమానం హైదరాబాద్ విమానాశ్రయంలో దిగేముందు గ్రౌండ్ కంట్రోల్‌వారు విమానంలో టైగర్ ఏదన్నా వుందా అనడిగారు అలవాటుగా.

"ఒక్క టైగరేం ఖర్మ మొత్తం జూ అంతా ఇక్కడే వుంది" అని సమాధానమిచ్చాడు పైలట్ విసుగ్గా.

డాక్టర్ "ఏమయ్యా! ఇంత చిన్న రిపేరుకే ఇంత ఎక్కువ ఛార్జీ చేస్తావా! మేం తీసుకునే ఫీజుకన్నా నీ రిపేరింగ్ ఛార్జీయే ఎక్కువగా వుందే"

మెకానిక్: "అవునండీ. మీరైతే సృష్టి మొదలైనప్పట్నుంచీ ఒకే ఒక మోడల్ మీద పరీక్షలన్నీ చేస్తున్నారు. మాకలా కాదుగా! రోజుకో కొత్తరకం మోడల్ మిషన్లు మా దగ్గరికి వస్తుంటాయి మరి"

ఓ దొంగ బేంకును మూడుసార్లు దోచుకున్నాడు. పోలీసాఫీసరు వచ్చి బేంకు మేనేజర్ని "ఆ దొంగతనాల విషయంలో ఏమన్నా ప్రత్యేకతలు కనిపించాయా?" అనడిగాడు.

"అవునండీ, వాడెవడో పెద్ద పీనాసిలా ఉన్నాడు. చివరిసారి వచ్చినపుడు మా టేబుల్స్ మీద ఉండే పేపరు వెయిట్లు కూడా ఎత్తుకు పోయాడు" అన్నాడు మేనేజరు.

ఉత్తరాలివ్వడానికి వచ్చిన పోస్ట్‌మేన్ ఓ ఇంటి గేటు దగ్గరున్న కుక్కని చూసి ఇంటతన్ని మీ కుక్క కరుస్తుందా అనడిగాడు. అతను కరవదని చెప్పాక గేటు తీసుకుని లోపలికి రాబోతుంటే కుక్క అమాంతం అతని మీదపడి పాంటు చింపేసింది. పోస్ట్‌మేన్ ఏడుపు మొహం పెట్టి "మీ కుక్క కరవదని చెప్పారే" అన్నాడు.

"అది మా కుక్క కాదు" అనేసి ఉత్తరాలందుకుని లోపలికెళ్ళిపోయాడు ఇంటి ఆసామి.

"రాజు అనే పేరుగల ఒంటికన్ను దొంగ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నార్రటా! పేపర్లో వేశారు చూశావా?"

"అలాగా! మరివాడి రెండో కన్ను పేరేమిటటా?"

COMMENTS